# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 23 | మే | 2025 | పేజీలు: 5




5

## రానున్న 3 రోజులు భారీ వర్షాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### అకాల వర్షంతో

# అన్నదాత ఇక్కట్లు

## కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే22 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షంతో అన్నదాతకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి, నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు ఖానాపూర్ ,బైంసా తదితర ప్రాంతాల్లో అకాల వర్షం కురిసింది రైతులు ఆరబోసుకున్న ధాన్యంతో పాటు కొనుగోలు కేంద్రాలలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది . కోనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకోచ్చినా లారీల కొరతతో ధాన్యాన్ని సకాలంలో తరలించకపోవడంతో ఈ ఇబ్బంది ఎదురైనట్లుగా రైతులు ఆవేదన చెందారు. గత 15 రోజులుగా వడ్లను ఆరబోసి నాణ్యమైన వడ్లను విక్రయించడానికి సిద్ధపడుతున్న తరుణంలో అకాల వాన ..మిగతా 2లో





### వరి ధాన్యం కొనుగోలు

# వేగవంతం చేయాలి

రానున్న మూడు రోజులపాటు అకాల వర్షాలకు

అప్రమత్తత అవసరం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యద ర్శి రామకృష్ణారావు

**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వర గా పూర్తిచేయాలని రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు అన్నారు. గురువా రం హైదరాబాద్ నుండి ఉన్న తాధికారులతో కలిసి టెలి కా న్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో అకాల వర్షాలు, వరిధాన్యం కొనుగో లు, ఖరీఫ్ సీజన్ సన్నద్ధం అం శాలపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా రా ష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అకాల వర్షాలు ఇంకా 2, 3 రోజులు కురిసే అవ కాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లే కుండా చర్యలు ..మిగతా 2లో

# కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో

అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల మేళా

యూఐ కేసులను పరిష్కరించేలా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్

పాల్గొన్న పోలీస్ స్టేషన్ అధికా రులు, రైటర్లు, సిబ్బంది

సాధ్యమైనంత వరకు పక్కా ప్ర ణాళికతో సబ్

డివిజనల్ పరిధిలో దాదాపు

300 కేసుల పరి ష్కరించేలా చర్యలు




5

## అకాల వర్షంతో
# అన్నదాత ఇక్కట్లు

**మొదటి పేజీ తరువాయి...**

అవస్థల పాలు చేసింది. ఆరుగాలం శ్రమించిన రైతన్నకు ప్రకృతి ,అధికారులు సహకరించిక నష్టం వాటిల్లింది . సోన్ మండల కేంద్రంలో ధాన్యాన్ని తగ్గించడంలో అధికారులు అలసత్వం చేశారని కొందరు రైతులు ఐకెపి ఉద్యోగినితో వాగ్వివాదానికి దిగారు వెంటనే తమ ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు.

### రోడ్డెక్కిన రైతన్నలు

ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో యంత్రాంగం విఫలమైందని తమ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని రైతన్నలు డిమాండ్ చేశారు.అకాల వర్షంతో తమ ధాన్యం తడిసి నాణ్యత తగ్గుతుందని కడెం మండల కేంద్రంతో సారంగాపూర్ బైంసా తో పాటు పలు ప్రాంతాల్లో గురువారం రైతులు రోడ్డెక్కి ధర్నా చేశారు . నాణ్యతకు సంబంధం లేకుండా ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని తమకు నష్టం వాటిల్లకుండా చూడాలని డిమాండ్ చేశారు. అధికారులు న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పడంతో తమ ధర్నాను విరమించారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

చేపట్టాలని తె లిపారు. అవసరమైన విత్తనా లు, యూరియా కొరత లేకుం డా చూడాలని సూచించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అన్న జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదే వి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, సంబంధిత అధికారులతో కల సి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనానికి ఎలాం టి ఇబ్బందులు లేకుండా అధి కారులను అప్రమత్తం చేయ డం జరిగిందని, లోతట్టు ప్రాం తాలు, వాగుల వైపు ఎవరు వెళ్లకుండా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ న ష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతు న్నదని, ప్రజలను అప్రమత్తం చేయడంతో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా టా ర్పాలిన్ కవర్లు సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో అవసరమైన విత్త నాలు, యూరియా కొరత లే కుండా చర్యలు తీసుకుంటు న్నామని, ఫర్టిలైజర్ దుకాణా లను తనిఖీ చేసి నకిలీ, నిషేధి త విత్తనాలు విక్రయించకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ ఆ ధ్వర్యంలో నకిలీ విత్తనాల అక్ర మ రవాణా జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపడుతు న్నామని తెలిపారు.

# రైతు కుటుంబాలకు అండగా నిలబడదాం

## మాజీ మంత్రి జోగు రామన్న





**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** తెలంగాణ లో కాంగ్రెస్ పాలన కంటే కెసిఆర్ పాలన బాగుండే నని ప్రజలు మరోసారి కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటు న్నారని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జో గు రామన్న అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గురువారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆదిలాబాద్ జిల్లా అ ధ్యక్షుడు జోగు రామన్న సమ క్షంలో నిర్మల్, ఖానాపూర్, ము దోల్, నియోజక వర్గాల ము ఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్త లతో చర్చించి కొన్ని విషయాల ను వెల్లడించారు. స్థానిక సం స్థల ఎన్నికలు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కేటీఆ ర్ దిశా నిర్దేశం చేశారు. అనం తరం జోగు రామన్న మాట్లాడు తూ బిజెపి కాంగ్రెస్ మోసపూ రిత హామీలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంద న్నారు. రానున్న ఎన్నికల్లో బిజె పి, కాంగ్రెస పార్టీ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, మళ్లీ కేసీ ఆర్ పాలనను ప్రజలు కోరు కుంటున్నారన్నారు. రైతాంగం పూర్తిగా సంక్షేపానికి గురవు తుందని రైతుల ఆత్మహత్య లు కరిగిపోతున్న తరుణంలో ప్రతి ఒక్క కార్యకర్త రైతు కు టుంబానికి అండగా నిలబడు తూ వారికి ధైర్యాన్ని కల్పించా లని సూచించారు. రానున్న రో జుల్లో కేసీఆర్ ప్రభుత్వం కచ్చి తంగా ఏర్పడుతుందని రైతు కుటుంబాలు వారి ఆత్మస్థైర్యా. న్ని కోల్పోకుండా ధైర్యం చెప్పా ల్సిన బాధ్యత బి ఆర్ ఎస్ పా ర్టీ నాయకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా రెడ్డి రమాదేవి. విలాస్, శ్యామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పెద్ద హనమజ్జయంతి పూజలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే22 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లాలో పెద్ద హనుమజ్జయంతి సందర్భంగా పలు ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆలయం ,చింతకుంట వాడ హనుమత్ ఆలయం ,బాగులవాడ ఆంజనేయ స్వామి ఆలయం ,ప్రియదర్శిని నగర్ దక్షిణ బాగం అభయాంజనేయ స్వామి ఆలయం ,శాస్త్రీనగర్ హనుమత్ ఆలయం ,ఇంద్రానగర్ భక్తాంజనేయ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బస్ డీపో వద్ద గల బోయవాడలో గల దక్షిణ ముఖి హనుమత్ ఆలయంలో అర్చకులు పట్వారి శ్రీ నివాస్ వేదమంత్రాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి.అలాగే కార్యసిద్ధి ఆంజనేయ స్వామి ఆలయంలో నాలం పవన్ కుమార్ జ్యోషి భక్తులందరికి ఆంజనేయ స్వామి అర్చనలు జరిపించారు .చింతకుంట వాడ అర్చకులైన గుండంపల్లి నరేందర్ శర్మ ఆంజనేయ స్వామి కి ఉదయాత్పూర్వమే అభిషేకం ,హారతి అర్చనలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నిర్మల్ మండల డీడియన్ అధ్యక్షుడు పట్వారి గోపాలకృష్ణ జ్యోషి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి జయంతులు మన తెలుగురాష్ట్రాలలో రెండుసార్లు జరుపుకోవటం జరుగుతుందనీ అయితే గతమాసంలో వచ్చినది జయంతి కాదని అది హనుమత్ విజయ దినోత్సవమని అన్నారు. ఈరోజు హనుమజ్జయంతి అని సూచించారు ,ఈరోజు ఆంజనేయ స్వామికి ఇష్టమైన సింధూర సేవ ,వడ మాల సేవ ,తమ్మళపాకుల సేవ శ్రద్ధాభక్తులతో చేసినట్లైతే ఆంజనేయ స్వామి కటాక్షం సులభంగా లభిస్తుందని ఉద్ఘాటించారు. పాపగ్రహ ,దుష్ట గ్రహ పీడలను అలాగే దుష్ట శక్తులను దూరంచేసే శక్తి ఒక్క ఆంజనేయ స్వామికే కలదని, అందుకే ఆంజనేయ స్వామిని ప్రతిరోజు ఆరాధించాలని గోపాలకృష్ణ సూచించారు. పట్టణంలోని అనేక ఆలయాలలో భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోళు చేయాలి

## నచ్చన్ ఎల్లాపూర్ చౌరస్తా వద్ద లింగాపూర్ రైతుల ధర్నా

**కడెం,మే 22 (ప్రజా జ్యోతి):** అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అకాల వర్షాల వల్ల నానిన ధాన్యమును ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని, ప్రస్తుతం నిల్వ ఉ న్న ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిర్మల్ జిల్లా కడెం మండలం లోని నచ్చన్ ఎల్లాపూర్ చౌర స్తా వద్ద గురువారం లింగా పూ ర్, మల్లన్నపేట్, మసాయి పేట గ్రామానికి చెందిన రైతులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. నె ల రోజులు గడుస్తున్నా పది శాతం కొనుగోలు జరిగిందని, ఏడు వేల వరి బస్తాలు కొనుగో లు చేశారని, ఇంక 40 వేల బ స్తాలు వరి ధాన్యం, కొనుగోలు కేంద్రం వద్ద నీళ్లలో తేలాడు తుందని, ఆవేదన వ్యక్తం చే శారు. హమాలీల కొరతతో ధాన్యం తూకం వేయకపోవ డంతో తూకం వేసిన ధాన్యం తరలింపులో జాప్యంతో గత రెండు రోజులుగ కురుస్తున్న అకాల



వర్షాలతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి ముద్దయితుందని, పలుచోట్ల ధాన్యం వరదలకు కొట్టుకుపోయి రైతాంగానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని రైతులు మండిపడ్డారు.ఒక సంచికి మూడు నుండి నాలుగు కిలోల దాన్యం కట్ చేస్తున్నారని,అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేసి ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేసారు. నచ్చన్ ఎల్లాపూర్ వద్ద రైతులు చేపట్టిన ధర్నాకు మద్దతుగా బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ బైఠాయించి నిరసన తెలిపారు.రైతులు చేపట్టిన ధర్నా వద్దకు చేరుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ రైతుల పేరుతో ప్రతిపక్ష పార్టీల రాజకీయ నాయకులు, రాజకీయం చేయవద్దు ఆన్నారు. ఎమ్మెల్యే ను రైతులు నిలదీసి వాగ్వాదానికి దిగారు. మేమందరం రైతుల మే అని, ధాన్యం కొనుగోల్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతులకు,ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ప్రతి తడిసిన గింజ కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హామీ మేరకు రైతులు ధర్నా విరమించారు.అనంతరం మండలంలోని లింగాపూర్ వద్దనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల దాన్యం తరలింపు వేగవంతం చేస్తామని రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# అకాల వర్షాల పరిస్థితులలో ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**రామకృష్ణాపూర్, మే 22,(ప్రజాజ్యోతి):** ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని తక్షణమే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట, సారంగపల్లి లోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గుడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ నేపథ్యంలో నెలకొన్న అకాల వర్షాల పరిస్థితుల కారణంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్దేశిక లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన లబ్ధిదారుల తో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రాంతాలకు త్రాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## భూష్యముఖ పర్వతాన్ని సందర్శించిన చిన్న జీయర్ స్వామి

**రామకృష్ణాపూర్, మే 22, (ప్రజాజ్యోతి):** మందమర్రి పంచముఖ హనుమాన్ రజితోత్సవ కార్యక్రమానికి త్రిదండి చిన్న జీయర్ స్వామి గురువారం ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఇందులో భాగంగా బొక్కలగుట్ట గ్రామంలోని భూష్యముఖ బాలాజీ వెంకటేశ్వర స్వామి పర్వతాన్ని సందర్శించి గిరిప్రదక్షిణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణంలో భాగంగా తమ వంతు కైకర్యాం 1 లక్ష 16 వేల రూపాయల నగదును చిన్న జీయర్ స్వామి ఆలయ కమిటీ వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమతా భావనే శ్రీమద్రామానుజుల వారి లక్ష్యం అని, ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బలికొండ కిషన్ మాట్లాడుతూ త్రిదండి చిన్న జీయర్ స్వామి గత 20 సంవత్సరాల క్రితం బుష్యముఖ పర్వతానికి విచ్చేసి వెంకటేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపనకు విచ్చేయడం జరిగిందని అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా మందమర్రికి విచ్చేసిన చిన్నజీయర్ స్వామిని భూష్యముఖ పర్వతాన్ని సందర్శించాలని కోరడం జరిగిందని తెలిపారు. సందర్భంలో భాగంగా గురువారం బొక్కలగుట్ట గ్రామంలోని భూష్యముఖ్య పర్వతాన్ని సందర్శించారని తెలిపారు.ప్రతి పౌర్ణమికి భూష్యముఖ పర్వతం చుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి గిరి ప్రదక్షిణలో పాల్గొని దేవాలయంలో జరిగే పూజలు అభిషేకాల్లో పాల్గొని వెంకటేశ్వర స్వామి, అంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భాగ్యరెడ్డి వర్మను ఆదర్శంగా తీసుకోవాలి

### భారతీయ బౌద్ధమహ సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్

**వాంకిడి, మే 22( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం తెలంగాణలోని దళిత దళిత సమాజం భాగ్యరెడ్డి వర్మాను ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలని భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ అన్నారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. 1888 లో జన్మించిన భాగ్యరెడ్డి వర్మ బ్రతికినంత కాలం దళిత సమాజ అభివృద్ధి కొరకు పోరాడారని, హైదరాబాద్, దాని చుట్టుపక్కల అంటరానితనం నిర్మూలన కోసం పట్టుబట్టి 36 సంవత్సరాలు నిరంతర పోరాటం చేశారని, అదే క్రమంలో దళిత విద్యార్థుల కోసం అనేక పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించారని అన్నారు. అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో అనేక పోరాటాలు చేసిన మహానుభావుడు భాగ్యరెడ్డి వర్మా అని కొనియాడారు. తెలంగాణలో బౌద్ధం వ్యాప్తి, అంటరానితన నిర్మూలన, దళితుల్లో విద్యాభివృద్ధి, బాల్యవిహాలు వంటి సమస్యలపై నిరంతర పోరాటం సాగించిన రని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్, మాజీ డి వి ఏం సి నాయకులు శ్యామ్ రావు దొండుని దుర్గె,,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్,రోషన్ ఉప్రే, అంబేద్కర్ ,బౌద్ధ సంఘం నాయకులు దుర్గం శ్యామ్ రావు లాహుజి,బలవంత ఉప్రే,మహేష్ కొయ్యాల,మారుతి,శివాజీ,దుర్గం సంతోష్,నూతన్,రమేష్, డిలాజీ, యోగు, అన్నా రావు, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**బెల్లంపల్లి,మే 22(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా కన్నాల మెయిన్ హైవే పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు చేశారు. కమిటీ అధ్యక్షులు సాంభాశివ రావు, కమిటీ సభ్యులు విగ్రహం వద్ద అన్నదానం చేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, డీసీసీఓబీసీ కో చైర్మెన్ బండి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసం అఖిల్ ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ చింతపండు శ్రీనివాస్, బొడ్డు నీలవర్మమూర్తి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాంకిడిలో గాలి బీభత్సం.

**వాంకిడి, మే 22( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గురువారం రోజు సాయంత్రం ఆకస్మిక్తంగా ఉరుపులు మెరుపులతో చల్లటి గాలి బీభత్సం రావడంతో, ప్రజలు ఉరుకులు పరుగులతో , స్థానిక వ్యాపార సముదాలలో బీభత్సం సృష్టించింది, గత నాలుగు రోజుల నుండి వాతావరణ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు తెలియజేయడంతో, ప్రజల తీవ్ర ఇబ్బందులు గురి అయ్యారు. దాదాపు గంటసేపు ఈదురు గాలులు విచడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**దండేపల్లి, మే22(ప్రజాజ్యోతి):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దండేపల్లి మండలంలోని మేదరి పేట భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ఆలయ కమిటీ సభ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా, హనుమాన్ చాలీసా పారాయణానికి భక్తులు ఉదయన్నే ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించారు, ఆలయానికి దండేపల్లి మండలం నుండి కాకుండా, మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి భగవద్గీత స్వాములు వచ్చి పూజలు చేసుకొని పారాయణం లో పాల్గొన్నారు, హనుమాన్ చాలీసా ఉదయం4 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పూర్తిచేసుకొని 121వ రోజు హనుమాన్ మాల ధరించిన కుర్సెంగ అరుణ్ గురు స్వామికి ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు చాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా,గురు స్వామి మాట్లాడుతూ, 121వ రోజు భక్తి శ్రద్ధలతో హనుమన్ మాల దరించినదుకు చాలా సంతోషంగా ఉందన్నారు, అనంతరం, భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాండూర్ మండల రైతులకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

### మండల వ్యవసాయ అధికారి సుష్మ



**బెల్లంపల్లి, మే 22(ప్రజా జ్యోతి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండల వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 23-05-2025 శుక్రవారం ఉదయం 7:00 గంటలకు నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సుష్మ నిర్వహించనున్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాలీ తాండూర్ వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి ఐబి అండర్ బ్రిడ్జ్ వరకు జరుగుతుంది. మండలంలోని రైతులు,ప్రజాప్రతినిధులు తప్పక హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం.

## నకిలీ భూమి పత్రాలు సృష్టించి, బాధితుని భూమిని

# కబ్జా చేసే ప్రయత్నం చేసిన కేసులో ఇద్దరి అరెస్ట్

**ముగ్గురిపై కేసు నమోదు**

**అదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు**

**ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**బాధితుని ఫిర్యాదు మేరకు ముగ్గురి పై ఫోర్జరీ కేసు నమోదు**

**నకిలీ పత్రాలు సృష్టించి అమా యకులను మోసం చేసే వారిపై**

**జిల్లా పోలీసుల ఉక్కుపాదం**



**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని మ హాలక్ష్మి వాడకు చెందిన ఆరే సుదర్శన్ కు చెందిన ప్లాట్ కు నకిలీ దస్తావేజులను సృష్టిం చి, స్థలాన్ని కాజేయాలని దురు ద్దేశంతో ఉన్న సందర్భంలో ఆ దిలాబాద్ రెండవ పట్టణ పో లీస్ స్టేషన్ లో బాధితుని ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేయగా ఆదిలాబాద్ పట్టణాని కి చెందిన ముగ్గురి ప్రమేయం ఉందని తెలిసిందని, ఈ ముగ్గు రిపై కేసు నమోదు అయిందని ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్ పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. నకిలీ పత్రాలు సృ ష్టించి అమాయకులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీ సుకుంటూ వారిపై జిల్లా పోలీ సులు ఉక్కుపాదం మోపుతా రని హెచ్చరించారు. ఆదిలా బాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఆరే సు దర్శన్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 189/25తో కేసు నమో దు అయిందని అందులో భా గంగానే ఆదిలాబాద్ పట్టణా నికి చెందిన వారు పవార్ నవ నీత్, గంద్రత్ మహేందర్ పడా ల చేతన్ కుమార్ (పరారీ)ల పై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని అరెస్టు చేయడం జరి గిందని తెలిపారు. ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ క రుణాకర్ రావు అరెస్టు చేసి గురువారం కోర్టు లో హాజరు పరచగా కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ కు అదిలాబాద్ జి ల్లా జైలుకు పంపడం జరిగిం దని తెలిపారు. కేసు దర్యాప్తు నందు మహాలక్ష్మి వాడలోని 122 స్క్వేర్ యార్డ్స్ భూమిని కాజేయాలని ఉద్దేశంతో ఎ1 నవనీత్ కొనుగోలుదారుగా, ఎ3 పడాల చేతన్ కుమార్, అమ్మిన వ్యక్తిగా రిజిస్ట్రేషన్ ఆఫీసు లో %ూ%2 గంద్రత్ మహేం దర్ సహాయంతో రిజిస్ట్రేషన్ చేయించుకుని నకిలీ పత్రాల ను సృష్టించి, సృష్టించిన పత్రా లు ఆధారంగా మున్సిపాలిటీ లో డోర్ నెంబర్ను సేకరించడం జరిగిందని తెలిపారు. తదుపరి మున్సిపాలిటీ అధికారులు డో ర్ నెంబర్ ను రద్దు చేయడం జ రిగిందని, నకిలీ పత్రాలను సృ ష్టించి అధికారులను మోసం చే యడం జరిగిందని తెలిపారు. అందుకుగాను ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రై మ్ నెంబర్ 189/25 తో అండ ర్ సెక్షన్ 467 ఆర్/డబ్లు 34 ఐపిసి కింద కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి రిజి స్ట్రేషన్ చేసుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రజలం దరూ జాగ్రత్తలు వహించాలని తెలిపారు. విచారణలో ఎవరై నా డోర్ నెంబర్ వచ్చే విధంగా కానీ నకిలీ పత్రాలను సృష్టించే విధంగా కానీ ప్రభుత్వ అధికా రులు సహకరించినట్లయితే వారిపై చర్యలు తీసు కోబడ తాయని తెలిపారు.



## వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**వాంకిడి, మే 22( ప్రజా జ్యోతి)** వాంకిడి, మండల కేంద్రం లోని ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద మహారాష్ట్ర నుండి తెలంగాణ వైపు వస్తున్న వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు, మహారాష్ట్ర వైపు నుండి అనుమతి లేకుండా మూగజీవులను తరలించవద్దని అధికారులు హెచ్చరించారు, మూగజీవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ ఎస్ ఐ ఉత్తం తెలిపారు, వీరి వెంట పశు వైద్య సహాయకులు రాజు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అనర్హులను తొలగించాలి

**బెల్లంపల్లి, మే 22(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలోని నూతన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయంలో షెటర్ల కేటాయిం పులో అవకతవకలు జరిగాయని అనర్హులను జాబితా నుంచి తొలగించాలని బాధితులు కోరారు. ఈ మేరకు గురువారం బెల్లంపల్లి డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. డిప్యూటీ తహశీల్దార్ సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.



## నాబార్డ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఎన్ఆర్ భూ సంపద పై

**నార్నూర్ మే 22(ప్రజా జ్యోతి)** మండలం లోని జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని, జిన్నింగ్ మిల్లును పరిశీలించిన అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన మండల్ లెవెల్ ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి భోధన తీరును పరిశీలించారు.. ఎఫ్ పి ఓ ఎల్ నార్నూర్ యందు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సబ్ కలెక్టర్ యువరాజ్ నాబర్ట్ బి ఓ డి ఏ డి %ూణజజ% భ్యాంకు మేనేజర్లు, మార్కెట్ కమిటి చైర్మన్ ఇంద్ర వేల్లి ఉత్తం లతో కలసి సమావేశం నిర్వహించారు . మండలం జిన్నింగ్ మిల్ ఆవరణలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ మీటింగ్ లో ఎఫ్ పి ఓ యొక్క కార్యకలాపాలు, జీనింగ్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎఫ్ పి ఓ బోర్డు సభ్యులు కాటన్ స్టోరేజ్ పెంచడానికి సహాయం కావాలని కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం జినింగ్ మిల్ తో పాటు, ఎఫ్ లకు విత్తనము, ఎరువులు కూడా ఇస్తున్నామని అన్నారు. అలాగే కూడా పెట్టాలని , ఎరువుల రవాణా చార్జీలు కోసం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచనలు చేశారు మండలంలోని చైర్మన్ బోర్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ వారి కార్యకలాపాలు, సమస్యల గురించి తెలుసుకున్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలుపుతూ అదిక సంఖ్యలో రైతులను లో మెంబర్ గ తీసుకోవాలని అన్నారు. అనంతరం 5 రోజుల శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకుంటున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగం సమస్యలపై ఎబివిపి రాజీలేని పోరాటం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** విద్యారంగ సమస్యల పరిష్కా రం తోపాటు, విద్యార్థుల భవి ష్యత్తు కోసం ఏబీవీపీ పని చే యడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పే ర్కొన్నారు. ఏబీవీపీ ఆధ్వ ర్యం లో ఆదిలాబాద్ లోని శిశు మం దిర్ లో నిర్వహించిన టిటిసి ఉచిత శిక్షణ తరగతులు ము గింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా స రస్వతి దేవి, స్వామి వివేకా నంద చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉచి త కోచింగ్ సహకరించిన ఉపా ధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. అత్యధిక స భ్యత్వం నమోదు కలిగిన వి ద్యార్థి సంఘం ఏబీవీపీ అన్నా రు. ఉచిత శిక్షణను విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు రాష్ట్ర కా ర్యదర్శి రాంబాబు, కుమార్, రవి కిరణ్. అక్షయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తనపల్లి పిఎసిఎస్‌లో నిధులు దుర్వినియోగం చేసిన సీఈఓపై

**జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఫిర్యాదు**



**ఖానాపూర్ మే 22 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నిధులు దుర్వినియోగం చేసిన సీఈఓ పై చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఫిర్యాదు చేశారు గురువారం సత్తనపల్లి పిఎస్ డైరెక్టర్లు బత్తుల నారాయణ బలాష్టు రాజన్న బాదం శంకర్ దొమ్మడి గణేష్ ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు గత అనేక సార్లుగా సంబంధిత జిల్లా సహకార శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో వారన్నారు



## ఈపీ ఆపరేటర్లకు ఆంక్షలు లేకుండా పదోన్నతులు ఇవ్వాలి

**బెల్లంపల్లి, మే 22(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓపెన్ కాస్ట్ లో చేస్తున్న ఈపీ ఆపరేటర్లకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పదోన్నతులు కల్పించాలని ఐఎన్టీయూ సి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఓపెన్ కాస్ట్ ఆవరణలో వారు కార్మికుల ను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓపన్ కాస్ట్ కు వచ్చే మూడు బస్సులలో ఒక బస్సును రద్దు చేశారని వెంటనే ఆ బస్సును పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



## జొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**మార్క్ పెడ్ డి ఎం. ప్రవీణ్ రెడ్డి**

**బోథ్, మే 22 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో జొన్న కొనుగోళ్లను గురువారం మార్క్ ఫెడ్ డిఎం ప్రవీణ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతవాతావరణ పరిస్థితుల దృష్ట్యా జొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ సొసైటి సిబ్బంది కి సూచించారు. ముఖ్యంగా ఈ నెల చివరి వరకు కొనుగోళ్లు జరుగుతాయాని రైతులు పండించిన పంటను ఈ నెల చివరి వరకు మార్కెట్ కి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కు పంటను అమ్ముకోవడానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి ఆకలి తీరుస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ ను అభినందించారు.ఈ కార్యక్రమం లో సొసైటీ సిబ్బంది, రైతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే22 (ప్రజాజ్యోతి).** గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి అంశాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజ్ వంటి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకుల అభివృద్ధి, వీధి లైట్ల ఏర్పాటు, రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టంచేశారు. జూన్ 30లోపు గృహ, వాణిజ్య పన్నుల వసూలు వంద శాతాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో పారిశుద్ధ్య, డ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నియంత్రణకు అవసరమైన ఫాగింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వీధి వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా మార్కెట్ ప్రాంతాల్లో తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్య కూడళ్ల వద్ద వ్యర్థాలను పారవేయకుండా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల వైద్య సేవలకు ప్రజా ప్రభుత్వం కట్టుబడింది

**ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్సరే ప్లాంట్ ప్రారంభం**

**ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ :**

**ఖానాపూర్ మే 22( ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం పేదల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉందని ప్రజా సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్రే మిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై అంకితమవ్వాలని అన్నారు.డాక్టర్లు ఎప్పటికప్పుడు స్టోర్ రూంలో భద్రపరచిన మందలను పరిశీలించాలని అన్నారు.కొరత లేకుండా చూడాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం పని చేస్తోందని అన్నారు. పట్టణంలో గల కానాపూర్ ఆస్పత్రికి ఖానాపూర్ తో పాటు కడెం పెంబి దస్తురాబాద్ మామడ మండల ప్రజల సైతం వైద్య చికిత్సల కోసం వస్తుంటారని ఎమ్మెల్యే బొజ్జో పటేల్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఆస్పత్రి సూపరిండెంట్ వంశీధర్ డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు 10 సం. కఠిన కారాగార శిక్ష.. రూ.10 వేల జరిమాన

**తీర్పు వెలువరించిన**

**జిల్లా అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ సీ ఎం రాజ్యలక్ష్మి**

**13 మంది సాక్షుల వాంగ్మూలం..**

**జైనథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు**

**కేసు నిరూపణలో ప్రతిభ కనబ రిచిన అధికారులను అభినందించిన**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** భార్యను మానసికంగా, శారీర కంగా హింసించి ఆత్మహత్య కు కారణమైన భర్తకు 10 సంవ త్స రాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ 10 వేలు జరి మానా విధిస్తూ జిల్లా అసిస్టెం ట్ సెషన్స్ జడ్జి సీఎం రాజ్యల క్ష్మి తీర్పు వెలువరించారు. నిందితులకు శిక్ష పడేలా సాక్ష్యా లు ప్రవేశ పెట్టిన పోలీసులను జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీ ఎస్ ఈ సందర్భంగా అభినందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. బోరజ్ గ్రామం సమీపంలో గల జిఎంఆర్ స్పిన్నింగ్ మిల్ క్వాటర్స్ వద్ద నిందితు డు సిడాం హిమంత్ రావు,తన భార్య జీవనం సాగిస్తూ ఉండే వారు. భర్త అయినా సిడాం హి మంత్ రావు పెళ్లి అయిన సం దర్భం నుండి ప్రతిరోజు మాన సికంగా, శారీరకంగా వేధింపుల కు గురి చేయడంతో ఆమె గత తేదీ 23.06.2019 న ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడిం ది. ఈ సందర్భంలో తండ్రి మడావి ఆనందరావు ఫిర్యాదు మేరకు భర్త సిడాం హిమంత్ రావు పై జైనథ్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 79/2019 తో యు/సెక్ 498-ఎ, 306 ఐపిసి తో కేసు నమోదు కాగా, జైనథ్ పోలీసులు విచారణ జరిపి కోర్టు లో చార్జిషీటు దాఖ లు చేయగా, కోర్టు డ్యూటీ అధి కారి ఎంఏ జమీర్ సహకారం తో గురువారం వరకు 13 మం ది సాక్షులను కోర్టు లో ప్రవేశ పెట్టి విచారించగా పి పి షైనీ సుల్తానా సాక్షులను విచారిం చి నేరం రుజువు చేయగా, అసి స్టెంట్ సెషన్స్ జడ్జి సీఎం రాజ్య లక్ష్మి ముద్దాయికి 10 సంవత్స రముల కఠిన కారాగార శిక్ష ప దివేల రూపాయలు జరిమా నా విధిస్తూ తీర్పు వెలువరిం చారని కోర్టు లైసెన్ అధికారి ఏ ఎస్ఐ ఏ వెంకటమ్మతెలిపారు. కోర్టులో నిందితునికి శిక్ష పడ డంలో ముఖ్యపాత్ర పోషించిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎ స్ ప్రత్యేకంగా అభినందించారు.

# కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో**

**అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల మేళా**

**యూఐ కేసులను పరిష్కరించే లా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్**

**పాల్గొన్న పోలీస్ స్టేషన్ అధికా రులు, రైటర్లు, సిబ్బంది**

**సాధ్యమైనంత వరకు పక్కా ప్ర ణాళికతో సబ్ డివిజనల్**

**పరి ధిలో దాదాపు 300 కేసుల**

**పరి ష్కరించేలా చర్యలు**



**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలింగాకంగా పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను వీలై నంత త్వరగా సరైన సమయం లో, సరైన దర్యాప్తును నాణ్య త ప్రమాణాలను పాటిస్తూ దర్యాప్తును పూర్తిచేసి ప్రజలకు న్యాయం చేకూరాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపీ ఎస్ తెలిపారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ సబ్ డివిజనల్ ప రిధిలో మూడు పట్టణ పోలీస్ స్టేషన్ లు, మూడు సర్కిల్ కా ర్యాలయాలు, మొత్తం 12 పో లీస్ స్టేషన్ లో పరిధిలో దాదా పు 300 కేసులను సాధ్యమై నంత వరకు పక్కా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూ చించారు. బాధితులకు సరైన న్యాయం అనగా నేరస్తులకు శిక్షలు పడడమే అని తెలిపా రు. ఒక్కో సర్కిల్ కార్యాలయ అధికారితో ప్రత్యేకంగా విడివి డిగా ఒక్కొక్క కేసుపై క్షుణ్ణంగా కేసు దర్యాప్తు, ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న కేసులను పూర్తి చేయాల ని సూచించారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న కేసులలో ఎంసి రిపోర్టులు, పీఎం ఈ రి. పోర్టు, ఎంవిఐ రిపోర్టులు, ఫైర్ అధికారి కార్యాలయంలో ఉన్న పెండింగ్ రిపోర్టులు, అగ్రికల్చర్ కార్యాలయంలో ఉన్న రిపోర్టు లు లాంటి చిన్నచిన్న వాటిని త్వరగా సంబంధిత అధికారు లతో మాట్లాడి పూర్తి చేయాల న్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ కే సులో నందు వారం రోజుల లో పు స్వాధీనం చేసుకున్న వాటి ని ఫొరెన్సిక్ లాబరేటరీ కి పం పాలని సూచించారు. 41 ఎ నోటీసులను వీలైనంతవరకు పూర్తిచేసి కేసు నమోదు అయి న వారికి అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని పెం డింగ్ లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. రైట ర్లకు, కోర్టు డ్యూటీ అధికారుల కు జవాబుదారితనం అలవ ర్చుకోవాలని సూచించారు. కే సుల పూర్తిలో ఎలాంటి తప్పు లు లేకుండా అన్ని రకాల జాగ్ర త్తలు పాటిస్తూ ఉండాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, సి హెచ్ కరుణాకర్ రావు, కె ఫణి దర్, వెంకటేశ్వరరావు,స్వామి, ఎస్సైలు పోలీసు సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# రానున్న 3 రోజులు భారీ వర్షాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో మే 22, (ప్రజా జ్యోతి)** తెలంగాణలో అల్పపీడనం ప్ర భావంతో రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించా రు.ప్రజల అప్రమత్తంగా ఉండా లని , రైతుల రక్షణ, ట్రాఫిక్, డ్రైనేజీ సమస్యలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అరేబియా సముద్రంలో అల్ప పీడనం - ఈ నెల 27న బంగా ళాఖాతంలో మరో అల్పపీడ నం - రాగల రెండు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు - ప్రకటన విడుదల చేసిన వాతా వరణ కేంద్రం తూర్పు మధ్య అరేబియా సముద్రం, దక్షిణ కోంకణ్ గోవా తీర ప్రాంత సమీపంలో అల్పపీడనం ఏర్ప డిందని హైదరాబాద్ వాతావ రణ కేంద్రం తెలిపింది. ఈ అల్పపీడనం ఉత్తర దిశగా కదులుతూ, రాగల 36 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వివరించింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది తదుపరి రెండు రోజుల్లో మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం ఓ ప్రకటనలో వివరాలు వెలువరించిందన్నారు దీని ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించిందన్నారు ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపిందన్నారు శుక్రవారం, శనివారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించిందని దీంతో రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు తగు చర్యలు చేప ట్టాలని భారీ వానల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కల గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో 18004251939 కంట్రోల్ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు